News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :172 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 9, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

ఐదారు రకాలుగా వడపోసి శాస్త్రీయ అధ్యయనం ద్వారా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తున్నాం. తెలుగుదేశంతో పాటు జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలకూ ప్రాధాన్యం ఉంటుంది. తొలి జాబితా చూసి అందరూ మెచ్చుకుంటారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం ఎంతో కీలకమైన అంశం. ప్రధాని మోదీ కూడా సానుకూలంగా ఉన్నారు. వంశధార, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంతో.. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీటిని అందించవచ్చు. 'మదనపల్లె ఫైల్స్' చాలా పెద్ద కుంభకోణం. రూ. 1,000 కోట్ల విలువైన భూములను దోచేశారు. విచారణలో అవన్నీ బయటపడుతున్నాయి. వైకాపా హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ మాఫియా తయారైంది. ఇసుక అవసరం ఉన్న వాళ్లు స్టాక్ పాయింట్లకు వచ్చి తీసుకెళ్లాల్సిందే. ట్రాక్టర్లను వదిలితే.. వాళ్లు మధ్యలో అమ్మకాలు పెడితే అదో ముఠాగా తయారయ్యే ప్రమాదం ఉంది. — ముఖ్యమంత్రి చంద్రబాబు



# త్వరలో జన్మభూమి-2

## జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ
## తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా
## అందరూ మెచ్చేలా నామినేటెడ్ పదవులు

సీకే న్యూస్ హైదరాబాద్ : 'తరలుదాం రండి మనం జన్మభూమికి.. తల్లిపాల రుణం కొంత తీర్చడానికి..' అనే పాట ఊరూరా మళ్లీ మార్మోగనుంది. ఐదేళ్లపాటు దోపిడీకి గురైన నవ్యాంధ్రను అభివృద్ధి చేసుకోవడానికి దాతల భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచిస్తున్నారు. త్వరలో జన్మభూమి-2 కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశంలో ఆయన సూచన ప్రాయంగా వెల్లడించారు. అన్న క్యాంటీన్లకు ప్రజల నుంచి సహకారం లభిస్తోందని.. ఇప్పటికి కార్పస్ ఫండ్‌గా రూ. 15 కోట్లు వచ్చిందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన తొలి పొలిట్‌బ్యూరో సమావేశంలో వివిధ అంశాలపై సుమారు 3 గంటలపాటు చర్చించారు. గతంలో మాదిరే వాట్సప్ ద్వారా తెదేపా సభ్యత్వ నమోదు ప్రారంభించనున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ చెప్పారు. కార్యకర్తలకు ప్రస్తుతం రూ. 2 లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ. 5 లక్షలకు పెంచుతున్నట్లు వివరించారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువ, విద్యార్థులు తక్కువ.. కొన్నిచోట్ల విద్యార్థులు ఎక్కువ, ఉపాధ్యాయులు తక్కువ ఉన్నారని.. వాటిలో సర్దుబాటు చేస్తున్నామని వివరించారు. సమావేశంలో చర్చించిన అంశాలను తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు విలేకరులకు వెల్లడించారు. అయిదేళ్లుగా విధ్వంసానికి గురైన రాజధాని అమరావతిని పట్టాలెక్కించడం, పోలవరం ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి, పీ4 విధానంలో పేదరిక నిర్మూలన, ఆగస్టు 15న అన్న క్యాంటీన్ల ప్రారంభం, నీరు-చెట్టు బిల్లుల విడుదల, జగన్ విధ్వంస పాలన - సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం తదితర

వివరాలు 2లో..

# అమెరికాలో సీఎం రేవంత్ పర్యటన: 5 రోజులు..10 ఒప్పందాలు



- అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన
- కాగ్నిజెంట్,చార్లెస్ స్క్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం
- బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి
- రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యం
- సీఎంను వెన్నంటి ఉంటున్న మంత్రులు

సీకే న్యూస్ హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హోల్డింగ్స్ సంస్థ వీ%-%హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై%-% ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి.స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా

వివరాలు 2లో..

# చెక్కుల క్లియరెన్స్ కొన్ని గంటల్లోనే

## సత్వర చెల్లింపులకు చర్యలు
## బ్యాంకులు డిపాజిట్లను పెంచుకోవాలి
## టాప్- అప్ గృహ రుణాలు పెరగడం ఆందోళనకరం
## తొమ్మిదో సారీ కీలక రేట్లలో మార్పుల్లేవ్
## యూపీఐ ద్వారా రూ.5 లక్షల వరకు పన్ను చెల్లింపులు
## ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష



సీకే న్యూస్ హైదరాబాద్ : 'ద్రవ్యోల్బణం ఇప్పటికీ ఎక్కువగానే ఉంది. ధరల్లో స్థిరీకరణ రానంత వరకు ఆర్థిక వ్యవస్థలో అధిక వృద్ధి స్థిరంగా కొనసాగలేదు. అయితే బ్యాంకులు, కార్పొరేట్ కంపెనీల బ్యాలెన్స్ షీట్‌లు బలంగా ఉండటం, ప్రభుత్వ మూలధన వ్యయాలు, ప్రైవేట్ రంగం పుంజుకోవడం లాంటివి వృద్ధికి దోహదం చేయొచ్చు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో ఒడుదొడుకులు వంటి వాటితో ఆర్థిక వ్యవస్థకు ముప్పు పొంచి ఉండొచ్చు.'

వివరాలు 2లో..

# కీలక సంస్కరణలు




- జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ల జారీ, పోస్టుల భర్తీలో వేగమే లక్ష్యం
- జూనియర్ అసిస్టెంట్ స్థాయి పోస్టులు ఇకపై గ్రూప్-3లోకి
- అమలు దిశగా నియామక సంస్థల కసరత్తు

వివరాలు 2లో..

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర సర్కారు ప్రకటించిన ఉద్యోగ క్యాలెండర్‌కు అనుగుణంగా నియామక సంస్థలు వెలువరించే ప్రకటనల్లో సంస్కరణలు చోటుచేసుకోనున్నాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఒకే విద్యార్హతలతో కూడిన పోస్టులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం, జనరల్ స్టడీస్ పరీక్ష (పేపర్-1) ఉమ్మడిగా నిర్వహించడం అందులో కీలకమైనది. టీజీపీఎస్సీతో సహా పోలీసు,

# వ్యవసాయశాఖ నిర్లక్ష్యం 4 లక్షల మంది రైతుల పాలిట శాపంలా మారింది

- రైతుల ఆశలను కూటమి సర్కారు ఆవిరి చేస్తోందన్న షర్మిల
- రైతులు కోరిన విత్తనాలు ఇవ్వడంలేదని ఆరోపణ
- 48 గంటల్లో జేజీఎల్-384 రకం విత్తనాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ : నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు కింద సాగునీరు వచ్చిందని సంతోషపడే లోపే, వ్యవసాయశాఖ నిర్లక్ష్యం 4 లక్షల మంది రైతుల పాలిట శాపంలా మారిందని ఏపీ కాంగ్రెస్



# ఐదేళ్లలో తొలిసారి.. పెరిగిన రాబడి

గడిచిన ఐదేళ్లలో తొలిసారిగా స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ రాబడి పెరిగింది. నిరుటితో పోల్చితే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై వరకు 7.44 శాతం వృద్ధి నమోదైంది. ఆగస్టు నుంచి భూముల మార్కెట్ విలువను సవరించనున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటన కూడా పెరుగుదలకు కారణమన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలలకు రూ.5,126.77 కోట్ల రాబడి వచ్చింది.

వివరాలు 2లో..

# అంగన్‌వాడీ కొలువుల జాతర




- త్వరలో 11 వేల పోస్టుల భర్తీ
- నాలుగేళ్లలో ప్రతి ఊరికీ తారురోడ్లు, వాగులపై వంతెనలు
- రెండేళ్లలో ఏడు లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్లు
- మహిళా సంరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు

సీకే న్యూస్ హైదరాబాద్ : 15 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లే (నర్సరీ) స్కూళ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతి పల్లెకు తారురోడ్లు, వాగులపై వంతెనలు నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పల్లెల్లో ప్రగతి కుంటుపడిందని, నిధుల

వివరాలు 2లో..

# కర్ణాటకతో ఆంధ్రా దోస్తానా

## కలిసి పనిచేస్తే సమస్యలకు పరిష్కారం
## ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడి



ఏపీ నుంచి స్మగ్లర్లు తరలిస్తున్న రూ.140 కోట్ల విలువైన ఎర్రచందనాన్ని వివిధ సందర్భాల్లో కర్ణాటక పోలీసులు పట్టుకున్నారు. దాన్ని వెనక్కి రప్పించేందుకు చొరవ తీసుకుంటాం. — పవన్ కల్యాణ్

సీకే న్యూస్ హైదరాబాద్ : బెంగళూరు (శివాజీనగర, యశ్వంతపుర), న్యూస్‌టుడే: కర్ణాటక- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న ఏపీలో ఏనుగుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. వాటిని బంధించేందుకు ఎనిమిది కుమ్కీ (ప్రత్యేకంగా పోషించిన) ఏనుగులను సమకూర్చేందుకు కర్ణాటక అంగీకరించడంతో హర్షం వ్యక్తం చేశారు. చిత్తూరు, పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతాల్లో అడవి ఏనుగులు పంటలను నాశనం చేస్తున్నాయని చెప్పారు.

వివరాలు 2లో..

# నేడు మరోసారి బెంగళూరుకు జగన్



మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు జగన్ మళ్లీ బెంగళూరుకు వెళ్లనున్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా పర్యటనకు వెళ్లనున్న ఆయన, ఆ పర్యటన ముగిశాక ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుంచి నేరుగా బెంగళూరుకు బయలుదేరనున్నారు. మూడు నాలుగు రోజులు ఆయన అక్కడే ఉండే అవకాశం ఉందని వైకాపా వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వైకాపాకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కొందరిని ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో బెంగళూరులో క్యాంపునకు తరలించిన సంగతి తెలిసిందే. వారిలో కొందరు అక్కడే ఉండగా, మరికొందరు వారి ప్రాంతాలకు తిరిగి వస్తున్నారు.

# త్వరలో జన్మభూమి-2

- మొదటి పేజీ తరువాయి

అంశాలపై పొలిట్‌బ్యూరోలో చర్చించినట్లు తెలిపారు. తెలంగాణలో తెదేపాను పటిష్ఠం చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

**సమన్యాయం జరిగేలా వర్గీకరణ**

ఎస్సీ వర్గీకరణ అంశం పొలిట్‌బ్యూరోలో చర్చకొచ్చింది.. జిల్లా యూనిట్‌గా, జనాభా ప్రాతిపదికన అమలు చేద్దామనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఏ వర్గమూ నష్టపోకుండా అందరికీ సమన్యాయం జరిగేలా జాగ్రత్తలు తీసుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు.

**పదవుల్లో మిత్రపక్షాలకూ ప్రాధాన్యం**

నామినేటెడ్ పోస్టుల భర్తీపై పొలిట్‌బ్యూరోలో చర్చించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇస్తామని.. చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ పనితీరు మెరుగుపరచడానికి, అన్ని విభాగాలు మరింత సమర్థంగా పనిచేయడానికి, పారదర్శక విధానాల రూపకల్పనలో పార్టీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం ఉంటుందని వివరించారు. ఐదేళ్ల వైకాపా హయాంలో తెదేపా కార్యకర్తలు, నాయకులపై నమోదైన అక్రమ కేసులపైనా సమావేశంలో చర్చించారు.

**డయాఫ్రం వాల్‌కు రూ. 990 కోట్లు**

వైకాపా ప్రభుత్వం పోలవరం డయాఫ్రం వాల్‌ను నాశనం చేసిందని.. దానికి రూ. 990 కోట్లు అవసరమవుతాయని చంద్రబాబు వివరించారు. అక్టోబరు లోపు నిర్మాణ సంస్థను ఎంపిక చేస్తామన్నారు.

**ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిద్దాం**

ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 'కుటుంబం ప్రాతిపదికన రేషన్‌కార్డు, పింఛన్లు, ఉచిత విద్యుత్తు వంటి పథకాలు ఇస్తుండడంతో వాటి కోసం కుటుంబాలు విడిపోతున్నాయని' అన్నారు. 'ఇది సరికాదు. తల్లిదండ్రులు, పెద్దవారిని మరో ఇంట్లో పెట్టి మేం మరోచోట ఉంటామంటే ఎలా.. అంతా కలిసి ఉండాలి కదా?' అని పేర్కొన్నారు. అందరూ కలిసి ఉన్నా.. ప్రస్తుత తీరులోనే పథకాలు పొందే విధానం అమలు చేద్దామని అభిప్రాయపడ్డారు. జనాభా నియంత్రణ కారణంగా.. దక్షిణాది రాష్ట్రాలు ఎక్కువ నష్టపోతున్నాయనే అంశాన్ని సభ్యులు ప్రస్తావించారు. జనాభా తగ్గిన కారణంగా కేంద్రం నుంచి నిధులు కూడా తగ్గిపోతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన సందర్భంగా సీట్ల పెంపులోనూ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని మాజీమంత్రి యనమల రామకృష్ణుడు గణాంకాలతో వివరించారు.

**వాలంటీర్ల సహకారంతో..**

పేదరిక నిర్మూలన కార్యక్రమంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకోవచ్చని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ప్రస్తావించారు. ప్రభుత్వం తరఫున పేదలను, ఉన్నతస్థానం లోని వారిని గుర్తించి ఇద్దరినీ అనుసంధానించేందుకు దోహదపడతారని చెప్పగా.. చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. జనసేన, భాజపా ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచించారు.

**పేదరిక నిర్మూలన.. పీ4 అమలుకు కార్యాచరణ**

రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పీ4 విధానం అమలుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో ఎక్కువసేపు దీనిపైనే చర్చ జరిగింది. సమాజంలో ఉన్నతస్థానంలో ఉన్న పది శాతం ధనవంతులు.. అట్టడుగున ఉన్న 20% మందికి ధన, సాంకేతిక, పలుకుబడి సాయం అందిస్తే వారి జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. సామాజిక బాధ్యత నిధి (సీఎస్‌ఆర్) కింద కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చే నిధులను కూడా ఈ కార్యక్రమానికి వినియోగించుకునే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచించారు.

**ఇసుకలో నేతల ప్రమేయం వద్దు**

ఎలాంటి ఛార్జీలు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించుకునేందుకు అనుమతివ్వాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. కొందరు వీటిపైనే ఆధారపడి ఉన్నారని.. వారిపై సెబ్ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారని ప్రస్తావించారు. 'అవసరం ఉన్న వాళ్లు స్టాక్ పాయింట్లకు వచ్చి తీసుకెళ్లాల్సిందే. ట్రాక్టర్లను వదిలితే.. వాళ్లు మధ్యలో అమ్మకాలు పెడితే అదో ముఠాగా తయారయ్యే ప్రమాదం ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయాల్లో బుకింగ్ పెట్టే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక తరలింపులో పార్టీ నాయకుల ప్రమేయం ఉండకూడదని.. దానివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని స్పష్టం చేశారు.

# చెక్కుల క్లియరెన్స్ కొన్ని గంటల్లోనే

**శక్తికాంత దాస్, ఆర్‌బీఐ గవర్నరు**

ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరుసగా తొమ్మిది సారీ కీలక రేట్లను యథాతథంగా ఉంచింది. ఆహార ద్రవ్యోల్బణం అధిక స్థాయిల్లోనే ఉండటం ఇందుకు కారణంగా తెలిపింది. ముున్ముందూ ద్రవ్యోల్బణంపై దృష్టి సారించడాన్ని కొనసాగిస్తామని పేర్కొంది. మూడు రోజుల పాటు జరిగిన పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశ నిర్ణయాలను గురువారం ఆర్‌బీఐ గవర్నరు శక్తికాంత దాస్ వెల్లడించారు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 'సర్దుబాటు విధాన వైఖరి ఉపసంహరణ'ను కొనసాగించేందుకు కూడా ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. చివరగా 2023 ఫిబ్రవరిలో కీలక రేట్లను సవరించారు. సమీక్షలో ఇతరముఖ్యాంశాలు..

**వృద్ధి.. ద్రవ్యోల్బణం**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వృద్ధి, ద్రవ్యోల్బణ అంచనాల్లో ఆర్‌బీఐ ఎటువంటి మార్పు చేయలేదు. సాధారణ వర్షపాతం నమోదుకావచ్చనే అంచనాలతో ఆర్థిక వ్యవస్థ వృద్ధి 7.2 శాతంగాను, రిటైల్ ద్రవ్యోల్బణం (సీపీఐ) 4.5 శాతంగా నమోదుకావచ్చనే అంచనాను కొనసాగించింది. 2025-26 ఏడాదికి రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4.4 శాతంగా అంచనా వేసింది. ఆహార ద్రవ్యోల్బణం వల్ల మలివిడత లేదా రెండో దఫా ప్రభావం ఉంటుందా? అనే అంశాన్ని కూడా ఎంపీసీ నిశితంగా పరిశీలిస్తుంటుందని దాస్ తెలిపారు.

త్రైమాసికం వారీగా అంచనాలు ఇలా..

**త్రైమాసికం - వృద్ధి ( లో) - ద్రవ్యోల్బణం ( లో)**

**తొలి - 7.1 - 4.5**

**రెండో - 7.2 - 4.4**

**మూడో - 7.3 - 4.7**

**నాలుగో - 7.2 - 4.3**

**డిపాజిట్లు..**

'అధిక ప్రతిఫలాన్ని ఇచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాలకు భారతీయ కుటుంబాలు ఆకర్షితులవుతుండటంతో... బ్యాంకుల రుణాల వృద్ధి కంటే డిపాజిట్ల వృద్ధి తక్కువగా ఉంటోంది. దీని కారణంగా రుణాలకు అవసరమయ్యే నిధుల విషయంలో బ్యాంకులకు సవాళ్లు ఎదురవుతున్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థకు ఇవి ద్రవ్యలభ్యత సమస్యను తెచ్చి పెట్టే అవకాశమూ ఉంద'ని దాస్ అన్నారు. వినూత్న పథకాలు, సేవల ద్వారా డిపాజిటుదార్లను ఆకర్షించాలని, తద్వారా కుటుంబాల నుంచి పొదుపు మొత్తాలను సమీకరించడంపై మరింతగా దృష్టి సారించాలని బ్యాంకులకు సూచించారు.

**టాప్-అప్ గృహ రుణాలు**

రుణ గ్రహీతలు తమ గృహ రుణంపై కొంత కాల వ్యవధి తర్వాత మళ్లీ రుణం తీసుకోవడం(టాప్- అప్) బాగా పెరగడం పైనా దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. రుణ- విలువ నిష్పత్తికి సంబంధించి నియంత్రణపరమైన మార్గదర్శకాలను పాటించడంబీ ముప్పుకు దారితీసే అంశాలు, రుణ నిధుల వినియోగంపై పర్యవేక్షణను కొన్ని సంస్థలు పూర్తి స్థాయిలో నిర్వర్తించడం లేదని వెల్లడించారు. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు దీనిపై సమీక్ష జరిపి.. తగు చర్యలు చేపట్టాలని దాస్ సూచించారు. అయితే టాప్- అప్ గృహ రుణాలు పెరగడం.. కొన్ని సంస్థల్లోనే కనిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**వ్యక్తిగత రుణాలు**

వ్యక్తిగత రుణాల్లో వృద్ధిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనిస్తుండాలని కూడా ఆయన బ్యాంకులకు సూచించారు. గతేడాది నవంబరులో ఆర్‌బీఐ చేపట్టిన చర్యలతో వ్యక్తిగత రుణాల్లో వృద్ధి కాస్త నెమ్మదించినప్పటికీ... కొన్ని విభాగాల్లో వ్యక్తిగత రుణాల్లో అధిక వృద్ధి కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా వినియోగ అవసరాల కోసం తీసుకునే రుణాలను నిశితంగా గమనిస్తూ ఉండాలని ఆయన వెల్లడించారు.

# అంగన్‌వాడీ కొలువుల జాతర

- మొదటి పేజీ తరువాయి

కొరత తీవ్రంగా ఉందని, వాటిని అధిగమించి ముందుకు వెళు
_న్నామని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక.. నాలుగు నెలలు పార్లమెంటు ఎన్నికలకే సరిపోయింది. గత ప్రభుత్వ పాలన సరిగా లేక పంచాయతీల్లో సమస్యలు పేరుకుపోయాయి. ప్రస్తుతం పాలకవర్గాలు లేకపోవడంతో పాలన కుంటుపడకుండా ప్రత్యేక అధికారులను నియమించాం. వారికి అన్ని విధాలా దిశానిర్దేశం చేస్తున్నాం. నిత్యం వీడియో కాన్ఫరెన్స్‌లు, ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఈ నెల అయిదో తేదీ నుంచి 'స్వచ్ఛదనం- పచ్చదనం' కొనసాగుతోంది.

**పంచాయతీల్లో బిల్లుల పెండింగు, నిధుల కొరత మాటేమిటి..**

మా ప్రభుత్వం వచ్చే నాటికి ఆర్థిక వ్యవస్థ అధ్వానంగా ఉంది. అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. గత ప్రభుత్వం ప్రధాన పద్దుల నిధులను పెండింగులో పెట్టింది. మేం ఆ భారం మోస్తున్నాం. దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నాం. మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేస్తున్నాం. బహుళ విధ కార్మికులకు పది నెలల పెండింగు జీతాలు ఇచ్చాం. పంచాయతీల నిర్వహణకు నిధులిచ్చాం.

గ్రామీణ రోడ్లు, వంతెనలు సరిగా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. వీటిని ఎలా పరిష్కరిస్తారు..

అధ్వాన రోడ్లకు రూ. 900 కోట్లతో మరమ్మతులు చేపట్టాం. కొత్త రోడ్ల కోసం ప్రభుత్వం రూ. 1700 కోట్లు కేటాయించింది. ప్రతి గ్రామానికి తారు రోడ్డు ఉండాలని, మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయాలని సంకల్పించాం. వచ్చే నాలుగేళ్లలో వీటిని పూర్తి చేస్తాం. అవసరమైనచోట వాగులపై వంతెనలు నిర్మిస్తాం. కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కట్టబోతున్నాం. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో.. సగానికి సగం సొంత భవనాలు లేవు. కేంద్రాన్ని నిధులు అడిగాం. వాటినీ దశలవారీగా నిర్మిస్తాం.

**స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ ఎలా సాగుతోంది..**

మహిళా సంఘాలకు ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున అయిదేళ్లలో రూ. లక్ష కోట్లు రుణసాయంగా ఇచ్చి కోటి మందిని కోటీశ్వరులను చేయడమే మా సంకల్పం. వారికిచ్చే రుణాలకు వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది. మహిళా స్వయం సహాయక సంఘాలకు గత ప్రభుత్వం నిలిపివేసిన వడ్డీలేని రుణాల పథకాన్ని పునరుద్ధరించాం. రూ. 350 కోట్లు వడ్డీ కింద చెల్లించాం. మహిళా సాధికారిత కోసం మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర సచివాలయంతో పాటు అన్ని జిల్లా కలెక్టరేట్లలో మహిళాశక్తి క్యాంటీన్లను ప్రారంభించాం. వాటిని మరింత విస్తరిస్తాం. మీ సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, కోళ్ల పెంపకం, వీడియోగ్రఫీ, తదితర 17 అంశాల్లో వారికి రుణసాయం అందిస్తున్నాం. సెర్ప్ ద్వారా 64 లక్షల మహిళా సంఘాలకు రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా తెస్తున్నాం. రుణం తీసుకున్న వారు చనిపోతే రూ. 2 లక్షల బీమా ఇస్తాం. రూ. 100 కోట్ల విలువైన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను మహిళలకే ఇచ్చాం. మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశాం. పాఠశాల విద్యార్థులకు 65 లక్షల జతల యూనిఫాం కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు ఇచ్చాం. గతంలో కుట్టుకూలి రూ. 50 ఉండగా.. దాన్ని రూ. 75కి పెంచాం. దివ్యాంగులకు పరికరాల పంపిణీ, ట్రై సైకిల్ సాయంతో ఉపాధి పొందేలా ప్రత్యేక పథకాన్ని చేపడుతున్నాం.

**అంగన్‌వాడీల నిర్వహణ ఎలా ఉంది.. వాటికి అదనపు వనరులు సమకూరుస్తారా..**

స్త్రీ శిశు సంక్షేమంలో అంగన్‌వాడీలదే కీలకపాత్ర. లోపాలను అరికట్టి ఆ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పర్యవేక్షణ చర్యలు చేపట్టాం. గతంలో అంగన్‌వాడీ కేంద్రాలకు గుడ్ల సరఫరా కాంట్రాక్టు రెండేళ్ల పాటు ఒకే గుత్తేదారుకు ఇవ్వడం వల్ల నిర్లక్ష్యం చూపారు. మేం వచ్చాక ఆ నిబంధనలు మార్చాం. ఆహారం, గుడ్ల సరఫరా పకడ్బందీగా సాగుతోంది. అంగన్‌వాడీలకు ఫర్నీచర్, ఇతర సామగ్రిని సమకూర్చాం. వాటిలో 11 వేల ఖాళీలను గుర్తించాం. త్వరలోనే భర్తీ చేస్తాం. ఉద్యోగ విరమణ సమయంలో అంగన్‌వాడీ టీచర్లకు రూ. రెండు లక్షలు, ఆయాలకు రూ. లక్ష చెల్లిస్తున్నాం. రాష్ట్రంలో 35 వేల అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. 15 వేలల్లో నర్సరీ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధన, ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చాం. ప్లే స్కూళ్లను ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లోనే నిర్వహిస్తాం. తద్వారా పిల్లలు నర్సరీ పూర్తి చేసిన వెంటనే ప్రాథమిక పాఠశాలల్లో చేరతారు.

# వ్యవసాయశాఖ నిర్లక్ష్యం 4 లక్షల మంది రైతుల పాలిట శాపంలా మారింది

- మొదటి పేజీ తరువాయి

అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. డిమాండ్ ఉన్న పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతుల ఆశలను పూర్తిగా ఆవిరి చేస్తున్నారని, క్రాప్ హాలిడే నుంచి బీడు భూములను సాగులోకి తీసుకువద్దామనే రైతుల ఆశను మళ్లీ చంపుతున్నారని షర్మిల మండిపడ్డారు. "పోలీసులను కాపలా పెట్టి టోకెన్లు ఇవ్వడం ఏంటి? పదో, పరకో ఇచ్చి కౌంటర్లు మూసేయడం ఏంటి? రైతులు అడిగింది కాకుండా, సర్కారుకు నచ్చిన విత్తన రకం కొనాలని ఒత్తిడి చేయడం ఏంటి? మహిళలు అని చూడకుండా విత్తనాల కోసం వర్షంలో నిలబెడతారా? తొక్కిసలాట జరుగుతుంటే చోద్యం చూస్తారా? రైతు పక్షపాతి అని చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి ఇది తగునా? పది రోజులుగా కాళ్లు అరిగేలా రైతులు విత్తన కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తుంటే కనిపించడం లేదా?" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

వెంటనే, 48 గంటల్లో జేజీఎల్-384 రకం విత్తనాలు 15 వేల క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ విత్తనాన్ని సైతం రాయితీ జాబితాలో చేర్చాలని కోరారు. బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## రేషన్, హెల్త్‌కార్డుల జారీపై మంత్రివర్గ ఉపసంఘం

- మొదటి పేజీ తరువాయి

మంత్రి దామోదర్ రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సభ్యులుగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త రేషన్, హెల్త్ కార్డులను వేర్వేరుగా ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. వీటికి ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలన్న విషయంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేసి విధివిధానాల్ని సిఫార్సు చేస్తుంది.

## అమెరికాలో సీఎం రేవంత్ పర్యటన: 5 రోజులు..10 ఒప్పందాలు

- మొదటి పేజీ తరువాయి

దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్?సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు కార్నింగ్ సంస్థ వెల్లడించింది. వీవీంట్ పార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. చార్లెస్ స్క్వాబ్ హైదరాబాద్ లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ఇవాళ ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధంతను ప్రకటించింది.

## కీలక సంస్కరణలు

- మొదటి పేజీ తరువాయి

గురుకుల, వైద్య నియామక, డీఎస్సీ నియామక మండళ్ల మధ్య సమన్వయంతో నిర్ణీత గడువు లోగా పరీక్షలు పూర్తిచేయడం ఈ సంస్కరణల లక్ష్యమని సర్కారు వర్గాల సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఏడాదికి సంబంధించిన ఉద్యోగ క్యాలెండర్‌ను అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. క్యాలెండర్‌లో పేర్కొన్న షెడ్యూలు ప్రకారం పరీక్షలు పూర్తిచేసే కార్యాచరణ మొదలైంది. ఈ ఏడాది వెలువరించిన గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రకారం ప్రధాన పరీక్షల సమయానికి మరో గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువడనుంది. 2022లో వెలువడిన గ్రూప్-2 ఉద్యోగ ప్రకటన పరీక్షలు డిసెంబరులో జరగనున్నాయి. ఈ పరీక్షల తేదీలు త్వరలో వెలువడే అవకాశాలున్నాయి.

**జరగనున్న మార్పులివీ...**

ప్రభుత్వ విభాగాలు, సొసైటీలు, కార్పొరేషన్లలో గ్రూప్-3, 4 కేటగిరీ పోస్టులన్నింటికీ కలిపి ఇక నుంచి గ్రూప్-3 నోటిఫికేషన్ రానుంది. గతంలో జిల్లా స్థాయి గ్రూప్-4 పోస్టులకు ఇంటర్మీడియట్, రాష్ట్ర స్థాయి గ్రూప్-3 పోస్టులకు డిగ్రీ అర్హతగా ఉండేది. ప్రస్తుతం గ్రూప్-3, 4 పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హతగా ఉంది. విద్యార్హతలు, పోస్టు హోదా ఒకటే కావడంతో జూనియర్ అసిస్టెంట్ స్థాయి పోస్టులన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకురానున్నారు. ఈ పోస్టులకు గ్రూప్-3 కింద టీజీపీఎస్సీ ఉమ్మడిగా పరీక్ష నిర్వహిస్తుంది. పరీక్షలో మార్కులు, ప్రతిభ ఆధారంగా అభ్యర్థులు తమకు ఇష్టమైన ఐచ్ఛికం ఇచ్చి గ్రూప్-3 కేటగిరీకి వెళ్లాలా? లేదా గ్రూప్-4 కేటగిరీకి వెళ్లాలా? అనేది నిర్ణయించుకునే అవకాశాన్ని ఇవ్వనుంది. తద్వారా వేగంగా నియామకాలు పూర్తిచేయాలని భావిస్తోంది. గ్రూప్-1 నోటిఫికేషన్‌తో కలిపి అటవీశాఖలోని అటవీ సహాయ సంరక్షకులు (అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) పోస్టులకు ఉమ్మడిగా ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు. ప్రిలిమినరీ పరీక్షలో వచ్చిన మార్కులు, ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ప్రధాన పరీక్షకు ఎంపిక చేస్తారు. అటవీశాఖ పోస్టులకు ప్రత్యేక అర్హతలు ఉంటాయి. ఆ అర్హతల మేరకు ఆయా అభ్యర్థులకు ప్రత్యేక మెరిట్ జాబితాను వెలువరించి ప్రధాన పరీక్షలు నిర్వహిస్తారు. అటవీ రేంజ్ అధికారుల పోస్టులను గ్రూప్-2లో అంతర్భాగం చేయనున్నారు. గ్రూప్-2 పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎఫ్ఆర్‌వో పోస్టులకు ఎంపిక చేయనున్నారు. గ్రూప్-1, 2, 3 కేటగిరీల పరిధిలోకి రాని మిగతా ప్రొఫెషనల్ కేటగిరీలకు చెందిన గెజిటెడ్ స్కేలు పోస్టులను ఒకే గొడుగు కిందికి తీసుకురానున్నారు. కొన్ని పోస్టులకు ప్రత్యేక విద్యార్హతలు ఉంటాయి. ఆయా పోస్టులకు వేర్వేరు నోటిఫికేషన్లు ఇవ్వకుండా వాటన్నింటినీ ఒకే నోటిఫికేషన్ కిందకు తీసుకువస్తారు. ఉదాహరణకు వసతి గృహ సంక్షేమాధికారులు, డివిజనల్ అకౌంట్స్ అధికారులు, ఇతర ఉన్నతస్థాయి పోస్టులు ఉంటాయి. ఆయా పోస్టులకు ఒకే నోటిఫికేషన్ ఇస్తారు. పేపర్-1 పరీక్షను ఉమ్మడిగా నిర్వహిస్తారు. సంబంధిత సబ్జెక్టుల స్పెషలైజేషన్ పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. తద్వారా ప్రభుత్వ ఉద్యోగాల నియామక కాల పరిమితి తగ్గుతుంది. అనంతరం ప్రతిభ ఆధారంగా మెరిట్ జాబితాలు ప్రకటించి.. నియామకాలు వేగంగా పూర్తిచేసేందుకు వీలు కలుగుతుందనేది సర్కారు, నియామక సంస్థల యోచన.

## ఐదేళ్లలో తొలిసారి.. పెరిగిన రాబడి

- మొదటి పేజీ తరువాయి

2023-24లో ఇది రూ.4,771.61 కోట్లుగా ఉంది. అంటే ఈ ఏడాది రూ.355.16 కోట్లు పెరిగింది.

**భూముల మార్కెట్ విలువ పెంపుపై ప్రభుత్వ ప్రకటనతో..**

ఆగస్టు నుంచి రాష్ట్రంలో కొత్త మార్కెట్ విలువలను అమల్లోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. మార్కెట్ విలువను సవరిస్తే రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగడంతోపాటు కొత్త స్థిరాస్తి ప్రాజెక్టులపైనా ప్రభావం పడుతుందన్న ఉద్దేశంతో జూన్ నెలాఖరు నుంచే ముందస్తు రిజిస్ట్రేషన్లు ప్రారంభించారు. జులైలో రిజిస్ట్రేషన్ల శాఖ మార్కెట్ విలువ నిర్ధారణ ప్రక్రియను ప్రారంభించి, షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో ఆగస్టు నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని భావించిన కొనుగోలుదారులు.. ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మొగ్గు చూపారు. స్థిరాస్తి విక్రయ సంస్థలు కూడా దీనిపై ప్రచారం చేయడంతో కొన్ని వెంచర్లలో ముందస్తు చెల్లింపులు చేసి.. రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. దీంతో గతేడాదితో పోల్చితే జూన్‌లో రూ.113.31 కోట్లు, జులైలో రూ.451.97 కోట్లు ఎక్కువ రాబడి వచ్చింది. జులైలో 2.05 లక్షల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గత ఏడాది ఇదే నెలలో 1.73 లక్షలు మాత్రమే జరిగాయి. ఏప్రిల్, మే నెలల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్లు, రాబడి అంతంతమాత్రంగానే వచ్చింది.

ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.1,115.22 కోట్లు, మే నెలలో రూ.1,079.31 కోట్లు, జూన్‌లో రూ.1,292.87 కోట్లు, జులైలో రూ.1,639.37 కోట్ల రాబడి వచ్చింది.

## కర్ణాటకతో ఆంధ్రా దోస్తానా

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతోను, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రేతోను ఆయన గురువారం సమావేశమయ్యారు. ఖండ్రేతో కలిసి మల్లేశ్వరంలో అటవీభవన్ సందర్శించారు. అక్కడే ఆయనను మైసూరు తలపాగాతో సత్కరించారు. అనంతరం విలేకర్లతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా తరలిస్తున్న రూ.140 కోట్ల విలువైన ఎర్రచందనాన్ని వివిధ సందర్భాల్లో కర్ణాటక పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. దాన్ని వెనక్కి తీసుకునే విషయంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వన్యప్రాణులను చంపి తరలించడాన్ని అడ్డుకునేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. తిరుమల, శ్రీశైలానికి వచ్చే కన్నడ భక్తుల కోసం యాత్రిసదన్ నిర్మాణాలకు భూమి కేటాయించాలని కర్ణాటక ప్రభుత్వం కోరిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎకో టూరిజం అభివృద్ధికి రెండు రాష్ట్రాలూ ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకోవాలనే అంశంపైనా చర్చించామని తెలిపారు. ఈ అంశాలపై కర్ణాటక ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

# బస్సు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

- కేశంపేట్ మండలం దత్తాయిపల్లి గ్రామ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు ప్రజా ప్రతినిధులు



సి కే న్యూస్ : ఆగస్టు 8:కేశంపేట మండలం దత్తాయ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని గ్రామానికి చెందిన కళాశాల విద్యార్థులు కోరుతున్నారు. ఉదయం వేళలో షాద్ నగర్ పట్టణానికి కళాశాలలకు వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆర్టీసీ డిపో అధికారులను కోరుతున్నారు

# శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహా ప్రతిష్టాపనకు భూమి పూజ.



సి కే న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహా ప్రతిష్టాపన కు ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినారు.

భూమి పూజ కార్యక్రమం మచ్చగిరి గుట్ట మాజీ చైర్మన్ మద్దసాని కిరణ్ కుమార్ శిల్ప రెడ్డి దంపతులు పాల్గొని. మీడియాతో మాట్లాడుతూ. సొంత నిధులతో ఆంజనేయ స్వామి విగ్రహము 21 ఫీట్ల ఎత్తు రెండు నెలల్లో ఈ కార్యక్రమం పూర్తి చేసి ఘనంగా గ్రామ ప్రజల గ్రామ పెద్దల సహకారం ద్వారా వేదపండితుల సమక్షంలో యాగం నిర్వహించి.


విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవం జరుపుకుంటామని మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి. మరియు గ్రామ పెద్దలు ప్రజలు ఈ భూమి పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి పారుదల శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా రైతంగం విజ్ఞప్తి



సి.కే న్యూస్ చేగుంట ఆగస్టు 09 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )అప్పటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం.గజ్వేల్ ఎం ఎల్ ఏ కల్వకుంట్ల చంద్రశేఖర రావు. ఉమ్మడి మెదక్ జిల్లాలో. అన్నపూర్ణ. అనంతగిరి .రిజర్వాయర్ రంగనాయక సాగర్. మల్లన్న సాగర్ .కొండపోచమ్మ సాగర్ లో నీళు లేక రిజర్వాయర్ లు అడుగంటిపోయే పరిస్థితి పరిస్థితి ఉంది కాబట్టి గత, సంవత్సరం ఆగస్టు మాసంలో అనంతగిరి రిజర్వాయర్ లో 3.32 టీ ఎం సీ ల నీళు ఉంటే ప్రస్తుతం 0.75. టీ ఎం సీ లు ఉన్నాయి.రంగనాయక సాగర్ లో .2.38 టీఎంసీలకు గాను ఇప్పుడు .0.67 టీ ఎం సీ లు మల్లన్న సాగర్ లో 18 టీ ఎం సీ లు గాను. ప్రస్తుతం 8.5 టీ ఎం సీ లు. కొండపోచమ్మ సాగర్ 10. టీ ఎం సీ లు. టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక మరొకవైపు వర్షాలు లేక రైతులు త్రివ ఆందోళనలో ఉన్నారు. వర్షాలు లేకపోవడంతో రిజర్వరులనుంచి నీళ్లు రాకపోవడంతో. పంటలు వెయ్యల వద్ద. అనే అయోమయంలో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే. ఈ సంవత్సరం జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది .కాబట్టి పక్కనటట్టి . మిడ్ మానేర్ నుండి. అన్నపూర్ణ రిజర్వాయర్ రంగనాయక్. సాగర్ మల్లన్నసాగర్ .కొండపోచమ్మ సాగర్. లకు నీటిని పంపింగ్ ద్వారా ఇరిగే అధికారులు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి అదేవిధంగా. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా .రైతులను అదుకొని మల్లన్న సాగర్. ఆగిపోయిన కాలువలను పూర్తి. చేసి కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాలని. ఉమ్మడి మెదక్ జిల్లా రైతాంగం పక్షాన విజ్ఞప్తి నమస్కారాలు చేయుచున్నాము. ధన్యవాదములు మెదక్ జిల్లా రైతంగం.

# పుట్టినరోజు సందర్భంగా తమ గురువుని ఘనంగా సన్మానించిన శిష్యులు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలంలో గత 20 సంవత్సరాలుగా విద్యార్థులకు విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తూ ఉన్నత స్థానాలను కైవసం చేసుకుంటున్న బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి.ఎన్.ఆర్ ను తన పుట్టినరోజు సందర్భంగా ఆయన శిష్యులు బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చెన్నం హనుమంతరావు, సెక్రటరీ యడారి శివరామకృష్ణ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బిఎన్ఆర్ గురించి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు పోతూ, అదే విధంగా తన విద్యాసంస్థల్లో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ, విద్యార్థులకు తనదైన శైలిలో ఉన్నత విద్యను అందిస్తూ వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేల చేస్తున్న కృషివళుడు బి.ఎన్.ఆర్ అని, అంతేకాక గతంలో ఒక మామూలు ప్రైవేట్ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కూడా ఎంతోమంది పిల్లలను తీర్చిదిద్ది ఉన్నత స్థానాలను అధిరోహింప జెసి, ఈనాడు విద్యాసంస్థలకు అధిపతి గా మారడం మామూలు విషయం కాదన్నారు, దానికి కారణం ఆయన కృషి పట్టుదల క్రమశిక్షణ ఆయన్ని ఇంత గొప్పవాణ్ణి చేశాయని, ఆయన మా గురువుని గర్వంగా చెప్పుకునేలా చేశారని, ప్రస్తుత రోజుల్లో నిన్న చేసిన సహాయాన్ని తెల్లారితే మరిచిపోయే మనుషులు ఉన్న ఈ సమాజంలో, తన ఉపాధ్యాయ వృత్తికి పునాది వేసిన ఒక గొప్ప విద్యాదాత కీర్తిశేషులు మాగంటి సూర్యం ఇప్పటికీ తన విజయాల్లో వెనకఉండి ముందుకు నడిపిస్తున్నాడు అంటూ అనుక్షణం చెప్పుకోవడం ఆయన నిబంధన నిబద్ధతకు నిదర్శనం, ఆయన రూపం బిఎన్ఆర్ మనసులోనే కాదు తన విద్యాసంస్థల్లో పెట్టుకోవడం తన నీతి నిజాయితీలకు ఆదర్శనం అన్నారు, ఇటువంటి మహోన్నత వ్యక్తి మా గురువు అని ఆయన్ని సన్మానించడం అందులోకి ఆయన జన్మదిన సందర్భంగా ఘనంగా సన్మానించడం అనేది మా అదృష్టంగా భావిస్తున్నామని, మా గురువు విద్యారంగంలో మరిన్ని బ్రాంచిలను ఏర్పరచి ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. ఆయనకు మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ .. ఆ షిరిడి సాయినాధుని ఆశీస్సులు ఆయన కుటుంబానికి విద్యార్థిని విద్యార్థులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు,

# డాయ్ యాప్ ప్రధాన నిందితుడు అరెస్ట్



- అరెస్టు చూపుతున్న పలమనేర్ డిఎస్పి విష్ణు రఘువీర్.

పలమనేర్ నియోజకవర్గం, ఆగస్టు 8. సి కె న్యూస్: పలమనేరులో డాయ్ యాప్ కలకలం అందరికీ తెలిసిందే. ఈ విచారణలో భాగంగా.... ఈరోజు, ప్రధాన నిందితుడు రాజేష్ ను, గంగవరం వద్ద, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

డీఎస్పీ రఘువీర్ మాట్లాడుతూ....

ఈ కేసులో మూడవ మూడవ ముద్దాయి రాజేష్ అని, ఇతను డాయ్ యాప్ గురించి మీటింగ్ లు నిర్వహించి, చాలామంది ఈ యాప్ లో ఇన్వెస్ట్ చేయడానికి ప్రధాన కారకుడు అయ్యాడని, 300 రూపాయలు కడితే రోజుకు 47 రూపాయలు చొప్పున వస్తుందని, అలా వెయ్యి నుండి మొదలైన ఈ మోసం లక్షలు ఇన్వెస్ట్ చేయడం వరకు చేరిందని, ఈ ఒక్క రాజేష్, 500 మందిని ఈ యాప్ లో చేర్పించాడని, డిఎస్పి తెలియజేశారు.

ఆయన మాట్లాడుతూ ....ఇతని అకౌంట్లు అన్ని పరిశీలించి, ట్రాన్సాక్షన్లు చెక్ చేయగా... ఇతనికి 35 లక్షల రూపాయలు కమిషన్ వచ్చినట్లు, ఆ కమిషన్ను, అతను ఉంచుకోకుండా, తిరిగి 31 లక్ష రూపాయలు ఈ యాప్ లోనే ఇన్వెస్ట్ చేసినట్టు, ఈ సందర్భంగా డిఎస్పి తెలియజేశారు.

ఒక్క పలమనేర్ లోనే కాకుండా... గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట, బెంగళూరు, పంజాణి ఇలా చాలా ఊర్లలో, ఈ యాప్ ద్వారా డబ్బు కట్టిన వాళ్ళు ఉన్నారని ఆయన తెలియజేశారు.

ఈ డాయ్ యాప్ ద్వారా దేశంలో కూడా, చాలాచోట్ల మోసపోయారని, నాగాలాండ్ లో కూడా దీనిపై కేసు రిజిస్టర్ అయిందని, ఏ1 ముద్దాయిగా, బాలసుబ్రమణ్యం, ఏ 2 గా టీనా ఉన్నారని, కేరళలో కూడా, ఈ యాప్ పై కేసు నమోదు అయినట్లు తెలిసిందని ఆయన తెలియజేశారు.

కేసులో ఏ 1 ముద్దాయిగా ఉన్న బాలసుబ్రమణ్యం, టీనాలు, మూడవ ముద్దాయి అయిన రాజేష్ భౌతికంగా చూడకపోయినప్పటికీ ఆన్లైన్లో పరిచయమై, వాట్సాప్ ద్వారా ఈ తతంగమంతా నడిచిందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ప్రజలను ఒకటే కోరుకుంటున్నానని, దయచేసి ఇలాంటి యాప్ లను నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ విష్ణు రఘువీర్ పిలుపునిచ్చారు.

దేశంలోని పలు బ్యాంకులకు ఈ అమౌంట్ వెళ్లిందని, త్వరలోనే ఆ డిటైల్స్ తెప్పించి,ఎవరెవరి అకౌంట్లకు వెళ్ళింది అనే విషయాన్ని రాబడతామని, ఈ ఇష్యూ పైన సీరియస్ యాక్షన్ తీసుకుంటామని, మా ఆఫీసర్లందరూ ఈ ఇష్యుని సీరియస్ గా తీసుకొని పనిచేస్తున్నామని, ఈ సందర్భంగా డిఎస్పి విష్ణు రఘువీర్ తెలియజేశారు.

ఈ ప్రెస్ మీట్ లో, డీఎస్పీ విష్ణు రఘువీర్, సిఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బిజెపి మండల కార్యదర్శి. మహేష్ పటేల్



సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 09 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )చేగుంట మండల్ పెద్ద శివనూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ఆదేశాల మేరకు చేగుంట మండల అధ్యక్షుడు భూపాల్ సమక్షంలో లబ్దిదారలకు చెక్కు లు అందజేశారు. చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామానికి చెందిన మాలోత్ గణేష్ 60,000రూపాయల చెక్కును అందచేసిన బిజెపి మండల యూవ నాయకులు అన్నం మహేష్ పటేల్ ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు చింతల భూపాల్ ,బిజెపి కార్యకర్తలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతుల దాడికి పాల్పడినఅధికారుల పై చర్యలు తీసుకోవాలి



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8, గురువారం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో ఇటీవల కాలంలో జనగాం బార్ అసోసియేషన్ న్యాయవాద దంపతులు ప్రైవేట్ కంప్లైంట్ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అక్కడ విధులు నిర్వహించే ఎస్ హెచ్ ఓ, ఎస్ఐ, ఏ ఎస్ ఐ మరియు పోలీస్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి వ్యక్తిగత దూషణలకు పాల్పడి దాడి చేసిన ఘటన పై తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ దాడికి కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని వారిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని పై అధికారులకు లేఖ రాసినారు. ఇట్టి విషయమై పోలీస్ ఉన్నతాధికారులు ఇప్పటివరకు వంటి చర్యలు తీసుకోకపోవడం తో న్యాయవాద సంఘాలు ముక్కుమడిగా దాడిని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ న్యాయవాదుల ఫెడరేషన్ అన్ని బార్ అసోసియేషన్లకు బంద్ కు పిలుపునివ్వడం తో పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టవలసిందిగా తెలిపినారు. ఇందులో భాగంగా వారికి మద్దతుగా గురువారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి న్యాయవాద పరిరక్షణకై చట్టం తీసుకురావాలని అలాగే దాడికి కారకులైన వారిని చట్టపరంగా తీసుకోవాల్సిందిగా హెచ్చరించినారు. ఇందులో భాగంగా శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామ్పల్లి ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు ఎన్ మల్లికార్జున రావు, మేకల దుర్గయ్య, దంతాల ఆనంద్ సుడిగాలి వెంకట నరసయ్య, పి బాలకృష్ణ, జున్ను ఐలయ్య తాండూరు మహేశ్వరరావు , కొండ నారాయణ, కలవల సుధాకర్ పొన్నం అనిల్, ఎస్ సత్యనారాయణ దొర పి ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో అశ్వాపురంకి చెందిన విద్యార్థికి బంగారు పతకం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీన జరిగిన రాష్ట్ర జావెలిన్ త్రో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని అఫ్రీన్ 16 సంవత్సరాల విభాగం లో బంగారు పతకం సాధించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు విద్యార్థిని ఆఫ్రిన్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలలో రాణించి భవిష్యత్తులో ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మనపల్లి ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ గా విజయలక్ష్మి, వైస్ చైర్మన్ గా గజేంద్ర భూపతి నియామకం

పలమనేరు, ఆగస్టు 8 సీకే న్యూస్. బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి లోని ఏపీ మోడల్ స్కూల్లో గురువారం స్కూల్ కమిటీ యొక్క ఎన్నిక జరిగింది. ఇందులో చైర్మన్ గా బేలుపల్లి గ్రామానికి చెందిన విజయలక్ష్మి, వైస్ చైర్మన్ గా గొల్లపల్లికి చెందిన జర్నలిస్టు గజేంద్రభూపతి ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముందుగా పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి కి మరియు బైరెడ్డిపల్లి మండల టిడిపి అధ్యక్షులు కిషోర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికైన కమిటీ మెంబర్లు అందరికీ కిషోర్ గౌడ్ శాలువలుకప్పి సన్మానించారు. చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి,అలాగే పాఠశాలలో పిల్లల శాతం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. మాపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్న కమిటీ మెంబర్లకు పిల్లల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదములు తెలిపారు.



# కొత్త కొమ్ముగూడెం గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,**సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పంచాయితీ పరిధిలోని పునరావాస గ్రామమైన కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు గురువారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడినది.

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా కొత్త కొమ్ము గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు మరియు ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్ధిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. ఈ వైద్య శిభీరంలో మొత్తం 85 మందికి సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్త కొమ్ముగూడెం గ్రామం కమ్యూనిటీ హాల్ మరియు గిరిజన ప్రాథమిక పాఠశాల మరియు గ్రామంలోని అన్నీ వీధులలో దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయడంతో పాటు కాలువలలో రోడ్డుకు ఇరువైపుల బ్లీచింగ్ చల్లరు వ్యాధుల బారిన పడకుండా గృహ మరియు వ్యక్తిగత పరిశు భ్రత తప్పక పాటించవలసిన ఆవశ్యకత పై సింగరేణి వైద్యులు కొత్త కొమ్ముగూడెం గ్రామస్తులకు అవగాహన కలిపించడం జరిగిందని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యులు ఇన్నయ్య, ఏరియా హాస్పిటల్ సిబ్బంది రూప, పీ. నందిని, సేవ కో ఆర్డినేటర్ కె. వీ. మారేశ్వర రావు, మాజీ సేవ కో ఆర్డినేటర్ యండి యూసఫ్, పెద్ద సంఖ్యలో కొత్త కొమ్ముగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.ఖ

## మచ్చగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ శిల్పారెడ్డి సహకారంతో .

- 21 ఫీట్ల శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 8.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన కు ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినారు.

భూమి పూజ కార్యక్రమం మచ్చగిరి గుట్ట మాజీ చైర్మన్ మద్దసాని కిరణ్ కుమార్ శిల్ప రెడ్డి దంపతులు పాల్గొని. మీడియాతో మాట్లాడుతూ. సొంత నిధులతో ఆంజనేయ స్వామి విగ్రహము 21 ఫీట్ల ఎత్తు రెండు నెలల్లో ఈ కార్యక్రమం పూర్తి చేసి ఘనంగా గ్రామ ప్రజల గ్రామ పెద్దల సహకారం ద్వారా వేదపండితుల సమక్షంలో యాగం నిర్వహించి.

విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవం జరుపుకుంటామని మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి. మరియు గ్రామ పెద్దలు ప్రజలు ఈ భూమి పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి బోర్ ను ప్రారంభించిన దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్

చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 09 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామ హైస్కూల్లో త్రాగునీటి సమస్య తీర్చుటకు బోర్ వేయడానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు...

ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షులు తీగల స్వామి గౌడ్, మహిళా అధ్యక్షురాలు నగరం లక్ష్మి, మంతూరి బాబు, రెడ్డి బాల నరసింహులు, జంగి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, ఎనగుర్తి మాజీ సర్పంచ్ గుండా శంకర్, నగరం మాజీ సర్పంచ్ ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి,బొమ్మెర శ్రీధర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, అనంతుల రాజు, కోరంద రవీందర్ రెడ్డి, పాతూరి భూపాల్ రెడ్డి, సాయి గౌడ్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు.



- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,** సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువు ను ఈ నెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటన ఇందులో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగింది. అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12 వ తేదీకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్సైట్ %ఎఎ్శ్రీఎఅఅవం.ఎశీఎ% ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మంత్రి గారూ..... మా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఎక్కడా...?

- జటప్రోలు గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ కరువు
- కళ్ళ ముందు సమస్యలు బోలెడన్ని
- గ్రామ ప్రజల సమస్యలు తీర్చేదెవరూ...?
- గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఉన్నట్టా....? లేనట్టా....?
- కాస్త వెతికి మా గ్రామానికి పంపించండి "మందు" శాఖా మంత్రి గారూ...!




**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియమించిన ప్రజా పాలనలో నేటికీ గ్రామానికి రాని స్పెషల్ ఆఫీసర్. చెప్పుకోవాలంటే చాలా సమస్యలు ఉన్నాయి అంటూ ,గ్రామ ప్రజల ఆవేదన. గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కి గ్రామ సమస్యలపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోని పరిస్థితి అంటూ, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఉన్నట్టా...? లేనట్టా....? అనే అయోమయ స్థితిలో గ్రామ ప్రజలు. గ్రామంలో ఇప్పటికే త్రాగునీటి సమస్య, వీధి దీపాల సమస్య, వర్షపు నిలువ నీటి సమస్య, వీధి కుక్కల సమస్య, మురికి కాలువల సమస్య, ఇలా పలు రకాల సమస్యలు ఉన్నాయని చెప్పుకోవాలంటే స్పెషల్ ఆఫీసర్ లేదనీ, ఇలా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే స్థానిక కొల్లాపూర్ నియోజక వర్గ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి జటప్రోలు గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఎక్కడున్నా పంపించే మార్గం చూడగలరని గ్రామ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావు ని కోరుతున్నారు లేకుంటే స్వయంగా మీరే వచ్చి మా సమస్యలు పరిష్కరించాలంటూ ప్రశ్నిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజలకు అండ



- జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్
- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన పబ్బు రాజు గౌడ్

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఆగస్టు 8:**కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ అని జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ అన్నారు. ఈ రోజు చౌటుప్పల్ మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ,దాసరి లింగయ్య లకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేదలు అనారోగ్యానికి గురై వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఎప్పటికప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రత్యేక చొరవతో మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, కైతాపురం గ్రామ మాజీ సర్పంచ్ గుడ్డేటి యాదయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజి సతీష్, ఊదరి శంకర్, బద్రి పోచయ్య, రాచకొండ కిష్టయ్య, ఎంగలి భీమయ్య, ఊదరి రవి, ఐతరాజు బక్కయ్య, వల్లబోతు బుచ్చయ్య, వల్లబోతు స్వామి దాసరి కిష్టయ్య, వల్లబోతు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఖు

# మండల కేంద్రంలో.సీజన్ వ్యాధుల పైన అవగాహన కల్పిస్తున్న డాక్టర్ స్వర్ణలత మేడం.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 8.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హై స్కూల్లో. వలిగొండ పిహెచ్సి. డాక్టర్ స్వర్ణలత మేడం పాల్గొని సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ . పరిసర ప్రాంతాల చుట్టుప్రక్కల పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరు ఇవి పాటించాలని అప్రమత్తంగా ఉండకుంటే మలేరియా డెంగ్యూ జ్వరాలతో ప్రమాదాలకు గురి అయ్యే అవకాశము ఉన్నదని ఆమె అవగాహన కల్పిస్తూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు విద్యార్థిని విద్యార్థులు మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐ ఆధ్వర్యంలో బైక్ సైలెన్సర్లు ధ్వంసం




**పలమనేరు, ఆగస్టు 8, సి కె న్యూస్.** పలమనేరు పట్టణంలో ఈరోజు బైక్ సైలెన్సర్లు సిఐ ఆధ్వర్యంలో ధ్వంసం చేయడం జరిగింది.

సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ... యువత బైక్ యొక్క సైలెన్సర్ లోని మఫ్లర్ తీసివేసి, శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్నారని, హ స్పీడ్,స్కూటర్ రైసింగ్ చేస్తూ... అమ్మాయిల ప్రక్కన వెళ్లడం, ఇలాంటి వాటిపై కంప్లైంట్లు వచ్చాయని, ఈ సందర్భంగా, సీఐ తెలియజేశారు.

అలాంటి స్కూటర్ల సైలెన్సర్లు స్వాధీనం చేసుకుని, వాటిని రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగిందని, తల్లిదండ్రులకు ఒక విజ్ఞప్తి ఏమనగా, విద్యార్థులను లేదా ఈ స్కూటర్ డ్రైవింగ్ చేసేవాళ్లను, శబ్ద కాలుష్యం కారణమయ్యే ఇలాంటి వాళ్లకు వారి వారి తల్లిదండ్రులు కౌన్సిలింగ్ ఇవ్వాల్సి ఉందని సీఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

ఈరోజు 45 సైలెన్సర్లు ధ్వంసం చేయడం జరిగిందని, ఇంకా పలమనేరు లో రెండు బైకులు ఈ విధంగా తిరుగుతున్నాయని, వాటిని కూడా, స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

## ఆదివాసి దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జరిపి జయప్రదం చేయండి.

- కన్నా రాజు ఆదివాసి తెగల సమన్వయ కర్త.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా యావత్ ఆదివాసీ తెగల సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఐక్యరాజ్య సమితి సూచించిన విధంగా జాతి కోసం జాతి అస్తిత్వం కోసం జాతి ప్రయోజనాల కోసం మన యొక్క హక్కుల్ని చట్టాలను కాపాడడం కోసం అహర్నిశలు శ్రమించి అంతః కరణ శుద్ధితో పనిచేస్తూ మన యొక్క హక్కులను సాధించాలని ఆ దిశగా ఆదివాసి సమాజంలో ఉన్నటువంటి దొరలు పటేళ్లు పూజారులు పేరంటాలు తలపతులు దేవర బాలలు యువతీ యువకులు ప్రతి ఒక్కరు కూడా జాతి అస్తిత్వం కోసం కనుమరుగై పోతున్నటువంటి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం ఐక్య ఉద్యమాల ద్వారా ముందుకు రావాలని ఇప్పటికే ఆదివాసుల యొక్క హక్కులు కాలరాసే విధంగా ప్రభుత్వాల యొక్క వ్యవహార శైలి ఉన్నదని రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు ఆదివాసి పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని షెడ్యూల్ ఏరియా ప్రాంత చట్టాలను హక్కులను పరిరక్షించే విధంగా పోరాటం చేయాలని తెలియజేస్తున్నాను.


## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**సీకే న్యూస్ ఆగస్టు 8 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ధర్మసాగర్ మండలానికి చెందిన 107 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 30లక్షల 60 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే కడియం శ్రీహరిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని , రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని , రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా 2లక్షల రూపాయలలోపు రైతు రుణ మాఫీ జరుగబోతుందని, తెలంగాణలో 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించలేదు ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయింది. వచ్చే నెలలో ఎకరానికి 7,500 రూపాయల చొప్పున రైతు భరోసా అందజేయబోతున్నాము నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ లో ముమ్మరంగా జరుగుతున్న క్రీడల సాంస్కృతిక కార్యక్రమాలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం భార్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత కార్యదర్శి దూదిపాల రవికుమార్ తెలిపారు. అందులో భాగంగా గురువారం న్యాయ వాదులు కాన్ఫరెన్స్ హాల్లో పాటల పోటీలు నిర్వహించారు. చాలా మంది న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది పోటీలో పాల్గొని అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకత ఏమిటంటే, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వస%శీ%త్ తన మధుర స్వరంతో చక్కటి హిందీ గేయాన్ని ఆలపించి అందరిని ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, మొదటి అదనపు జ్యుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయిశ్రీ, మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ పాటల పోటీలలో న్యాయ నిర్ణేతలుగా జడ్జి భానుమతి న్యాయవాదులు గాజుల రామ్మూర్తి, సింగ్ ఉపేందర్ న్యాయశాఖ సిబ్బంది నుంచి మీనా కుమారిలు వ్యవహరించారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08, జనగాం బార్ సోసియేషన్ లో న్యాయవాదుల దంపతులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారి పిలుపుమేరకు కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు రేపు విధులు బహిష్కరిస్తూ జిల్లా కోర్టు భవనం ఎదుట నిరసన తెలియజేశారు. న్యాయవాదులపై పోలీసుల దాడి ఏమైన చర్యగా ఖండిస్తూ భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతమైతే ఉద్యమం ఉధృతం చేస్తామని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని న్యాయవాదుల పైన ఎవరైనా దాడికి పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వర రావు, ఎమ్మెస్సార్ రవిచంద్ర, దూదిపాల రవికుమార్, సాదిక్ పాషా, ప్రవీణ్ కుమార్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## జల శక్తి అభియాన్ కేంద్ర కమిటీ సభ్యులు జిల్లాలో పర్యటన, సమీక్ష సమావేశం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08, గురువారం కేంద్ర జల శక్తి అభియాన్ కమిటీ సభ్యులు ఇస్మాయిల్ ఖాన్ డిప్యూటీ సెక్రటరీ మరియు శ్రీనివాస్ విటల్ గ్రౌండ్ వాటర్ టెక్నికల్ అధికారి జిల్లా లోని కొత్తగూడెం మండలం లో పర్యటించారు. ముందుగా కొత్తగూడెం మండలం త్రీ ఇంక్లైన్ బృహత్పల్లె ప్రకృతి వనం 10 ఎకరాల్లో నాటిన 36వేల మొక్కలు ను సందర్శించారు. అనంతరం త్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీ పరిధిలోని నీటి కుంట ను మరియు కృషి విద్యన్ లో పామాయిల్ మరియు మునగ ప్లాంటేషన్ ను సందర్శించారు. అనంతరం రుద్రంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు నాటిన నర్సరీ నర్సరీ మరియు స్కూల్ గార్డెన్ పరిశీలించారు. అనంతరం విద్యానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించారు. పాల్వంచ మండలం తో గూడెం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను సందర్శించి వాటర్ ప్లాంట్ లో జలశుద్ధి ఏ విధంగా జరుగుతుంది, నీటి శుద్ధి పరీక్షలు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు.

అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులు మరియు తీసుకున్న చర్యలు అభినందనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. తిరిగి నవంబర్లో జిల్లా పర్యటనకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, మిషన్ భగీరథ తిరుమలేష్, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంట నిర్మించాలి.

- వర్షపు నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాల అభివృద్ధి తోడ్పడాలి.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08, చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీలో నిర్మించి నటువంటి రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఇంకుడు గుంట నిర్మాణాన్ని పరిశీలించి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంటను నిర్మించాలని తద్వారా ప్రతి భవనం పై పడినటువంటి వర్షపు నీటి చుక్కను వడిసి పట్టి భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పడాలని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేసినారు. ప్రభుత్వం బిల్డింగ్ లకు గాని ప్రైవేట్ బిల్డింగ్లకు గాని ప్రతి ఒక్కరు వీటిని నిర్మించి భావితరాల భవిష్యత్తుకు బాట వేయాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యానగర్ గ్రామ పంచాయతీలో నిర్మించి నటువంటి రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ తో పాటుగా కొత్త వరవడి తోటి ఏర్పాటు చేసినటువంటి పిచ్చి గడ్డిని తొలగించు యంత్రాన్ని పరిశీలించారు. ఈ యొక్క విధానం చాలా బాగుందని ఈ యొక్క యంత్రాన్ని అందరూ ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలని తెలియజేసి అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో పనస మొక్కను నాటి, ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అందరూ కూడా మొక్కలు నాటే విధంగా ఉత్తేజితం చేసి పర్యావరణ పరిరక్షణ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలియజేసినారు. వీరి వెంట ఇట్టి కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మరియు ఏసీఎల్ బి విద్యా చందన, చుంచుపల్లి తాసిల్దార్ మరియు విద్యానగర్ ప్రత్యేక అధికారి పానెం కృష్ణ,ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్ , ఎంపీఓ సత్యనారాయణ ఈజీఎస్ ఈసీ పి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది మొదలు వారు పాల్గొన్నారు.

## “స్వచ్ఛదనం - పచ్చదనం” పనులను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,ఈనెల 5వ తేదీ నుంచి జరుగుతున్న “స్వచ్ఛదనం - పచ్ఛదనం” కార్యక్రమమును పరిశీలించుటకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి వీపీ గౌతమ్ గురువారం భద్రాద్రి కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా విద్యానగర్ గ్రామ పంచాయతీలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ( వర్షపు నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంత )ని పరిశీలించారు. ఆ యొక్క ఇంకుడు గుంతని ఏ విధంగా తయారు చేశారు , దానికి పట్టిన వరలెన్నీ, నీరు ఎలా ఇంకుతుంది అనే విషయాలని క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రుద్ర%శీ%పూర్ గ్రామ పంచాయతీ లోని హైస్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి మెడిసినల్ ప్లాంట్స్, టాల్ ప్లాంట్స్, స్కూల్ గార్డెన్,కమ్యూనిటీ ప్లాంటేషన్ మొక్కల విశిష్టతను జిల్లా కలెక్టర్ ను గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులకు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసి అభినందించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పశు సంతతి నియంత్రణ కేంద్రం (యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ) సందర్శించి అక్కడ తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 27 వ వార్డులోని ప్రగతి మైదానంలో మొక్కలు నాటారు. అనంతరం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమం అనంతరం కూడా గ్రామాలు పట్టణాలలో అదే ఉత్సాహంతో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన , జిల్లా పంచాయతీ అధికారి వి చంద్రమౌళి, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రమణ రావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ మరియు ఎంపీడీవో చుంచుపల్లి విడివి అశోక్ కుమార్ , మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సంజీవరెడ్డి, సత్యనారాయణ , నరేందర్ నాని, రమేష్ మొదలగువారు మరియు ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఏపిఎం రామకృష్ణ , ఈజీఎస్ ఈసి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల బస్సును ఢీకొట్టిన ట్రాలీ ఆటో

- ఆటో నడుపుతున్న వ్యక్తులకు తీవ్ర గాయాలు
- దర్యాప్తు జరుపుతున్న పోలీసులు



పెబ్బేరు ఆగస్టు08 (సీ కే న్యూస్)ఆగి ఉన్న పాఠశాల బస్సును ట్రాలీ ఆటో ఢీ కొట్టిన సంఘటన పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం.కర్నూల్ వెళ్ళపు వెళ్తున్న ట్రాలీ ఆటో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న మాంటిస్సోరి ప్రవేట్ పాఠశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పాఠశాల విద్యార్థులకు చిన్న చిన్న గాయాలు కాగా ఆటో నడుపుతున్న డ్రైవర్ వెంకటేష్ తో పాటు మహేంద్ర,గురుస్వామి ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నేషనల్ హైవే అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రులు డోన్ కు సంబంధించిన వారిగా సమాచారం. ఈ సంఘటనపై ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు

## మరదలిపై బావ అత్యాచారయత్నం
## కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు




పెబ్బేరు ఆగస్టు08 (సి కే న్యూస్)భార్య చనిపోయిందని అన్న వడ్డే కురుమూర్తి అతని ఇద్దరు పిల్లలను ఆదరించి తనతో పాటు ఆదరించిన తమ్ముడి భార్యపై బావ అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటనపై గురువారం పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేశారు.పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వివాహితను తన భర్త అన్న వడ్డే కురుమూర్తి అత్యాచారానికి యత్నించాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పరిస్థితులు అస్తవ్యస్తం



సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు8 : సర్పంచుల పదవీకాలం ముగిసి నెలలు కావస్తున్నా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది దీనితో పారిశుద్ధ్యం కారణంగా విపరీతమైన దోమల బెడదతో గ్రామాలలోని ప్రజలు విపరీతమైన కాళ్లు,చేతులు,వంటి నొప్పులతో బాధపడుతూ ఇంటికే పరిమితమైతున్నారు. వేములపల్లి గ్రామంలో కొంతమంది గ్రామ సమస్యపై వివరణ కోరగా గ్రామ అధికారులకు సమస్యను విన్నవించుకున్నా కానీ గ్రామాలలోని రాజకీయ పలుకుబడి ఉన్నవారు మా మాట మీరు వినాలి కానీ ఎవరో చెప్తే మీరు వినేది ఏందీ అని ఒత్తిడి తెస్తున్నారని అంటున్నారు అని అన్నారు ఇకనైనా పై అధికారులు గ్రామ సమస్యలపై దృష్టి సారించి దోమల బెడద మరియు పారిశుద్ధ్యం పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు

## శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం




సీకే న్యూస్ ప్రతినిధి ( రాజ్ కుమార్), ఆగస్టు 08 కర్మన్ ఘాట్ పోచమ్మ టెంపుల్ గ్రౌండ్ లో గణపతి పూజ, పాత్ర: కాల పూజలు, రుద్ర హెూమం, సర్వ సుప్త హెూమం, సుదర్శన హెూమం, మూల విరాట్ గత 3 రోజుల నుండి 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . శ్రీ పోచమ్మ కమిటీ బృందం మాట్లాడుతూ శ్రీ పోచమ్మ టెంపుల్ 1972లో ఎరుకల ఈశ్వరయ్య గౌడ్ మాజీ సర్పంచ్ నిర్మించడం జరిగిందని 09 తారీకున ఉదయం 9: 39 నిఎంలకు శ్రీ పోచమ్మ తల్లి యంత్ర ప్రతిష్ట 10 తారీకు శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట 11 వ తారీకున శ్రీ పోచమ్మ అమ్మ వారి బోనాల పండుగ 12వ తారీఖున సోమవారం సాయంత్రం శ్రీ పోచమ్మ అమ్మవారి ఘటాలా ఊరేగింపు కార్యక్రమం జరగబడును అని చాముండేశ్వరి గురు దత్త పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మజీ శ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ గురూజీ గారి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరుగును అని ఈ కార్యక్రమానికి వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఎరుకుల కృష్ణ గౌడ్ శ్రీ పోచమ్మ టెంపుల్ కు సహకరించిన ఆలయ కమిటీ బృందానికి, సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడి ఆయాల వీడ్కోలు సమావేశం

### ఇద్దరు ఆయాలకు ఘనంగా సన్మానించిన షాద్ నగర్ ఫరూక్ నగర్ అంగన్వాడీ టీచర్స్





సి కే న్యూస్ :ఆగస్టు 8:షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు అంగన్వాడీ అయలు రిటైర్మెంట్ అవడం జరిగింది. వారికీ షాద్ నగర్ ఫరూక్ నగర్ అంగన్వాడీ టీచర్స్ వారికీ ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.అలాగే రిటైర్మెంట్ అయినా సందర్భంగా వారికీ ఘనంగా సన్మానకార్యక్రమం నిర్వహిచారు.అలాగే ఇద్దరు 5 సంవత్సరాల నుండి షాద్ నగర్ ప్రాజెక్టు సెక్టర్ మరియు నందిగామ సెక్టర్ కు సూపర్వైజర్ గా పనిచేసి హైదరాబాద్ కు బదిలీ పై వెళ్లినందుకు వారికీ కూడా షాద్ నగర్ సి. డి. పి. ఓ నాగమణి మరియు ఫరూక్ నగర్ కు చెందిన అన్ని అంగన్వాడీ సెంటర్లకు చెందిన టీచర్స్ ఈ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొనినారు

# 169మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి పొంగులేటి





- పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యమని వెల్లడి
- ఖమ్మం రూరల్ మండలంలో 169 మందికి లబ్ధి
- సాయి గణేష్ నగర్ లో తీజ్ సంబరాల్లో పాల్గొన్న శీనన్న

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్:** అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్యచికిత్స పొందిన పేదవారికి ఆర్థిక తోడ్పాటునిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పంపిణీ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 169 మంది లబ్ధిదారులకు రామ్ లీలా ఫంక్షన్ హాల్లో రూ. 50లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నానుని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు నిధులు విడుదల చేయకుండా బీఆర్ఎస్ సర్కారు తాత్సారం చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అలా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో పెండింగ లో ఉన్న ఫైళ్లకు కూడా నిధులు మంజూరు చేసి.. చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.

తీజ్..జోష్: స్థానిక సాయి గణేష్ నగర్ లో గురువారం రాత్రి నిర్వహించిన బంజారాల తీజ్ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. కాసేపు వారితో కలిసి సంప్రదాయబద్ధంగా కోలాటమాడి.. అందరిలో జోష్ నింపారు. బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు రామ్మూర్తి నాయక్, భుజంగ రెడ్డి, వీరారెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, రవి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జటప్రోలు లో 394 ఉర్సే షరీఫ్ దర్వేష్ అలీ షా ఖాద్రీ

- కుల మతాలకు అతీతంగా ఈ ఉర్సు ప్రత్యేకత
- రాష్ట్రంలో ఈ ఉర్సు ఓ చరిత్ర
- భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరిన పీఠాధిపతి
- దర్గా పీఠాధిపతి సయ్యద్ షా బురానోద్దీన్ షా ఖాద్రి



**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** ఉమ్మడి మహబూబ్ నగర్ లోని నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రం లోనీ జటప్రోలు గ్రామంలో నేడు గ్రామంలో ఉన్న పెద్ద దర్గా 394 ఉర్సే షరీఫ్ దర్వేష్ అలీషా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు జరుగుచున్నాయని ఆ దర్గా పీఠాధిపతి సయ్యద్ షా బురానోద్దీన్ షా ఖాద్రి తెలిపారు అనంతరం వారు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేనటువంటి చరిత్ర ఈ దర్గాకు కలదని వారు తెలిపారు విషయానికి వచ్చినట్లయితే ఈ గ్రామంలో ఈ ఉర్సు హిందూ ముస్లిం మతాలకతీతంగా ఈ ఉత్సవాలు జరుపుకుంటారని తెలుపవచ్చు తాత ముత్తాతల కాలంలో ఈ దర్గా మరియు గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ మదన గోపాలస్వామి ఇద్దరు కూడా చిన్ననాటి మిత్రులని దర్గా కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్న మాట ఇందుకుగాను ఈ ఉర్సు గందోత్సవం మొదటగా సయ్యద్ షా బురానోద్దీన్ షా ఖాద్రి ఇంటి నుండి బయలుదేరి చిన్ననాటి మిత్రుడైన మదన గోపాల స్వామి ఆలయం నుంచి ఆలయ పూజారి మదన గోపాల స్వామి గంధం తీసుకొని దర్గా పీఠాధిపతి కి అందిస్తాడని ఆ తర్వాత దర్గా షరీఫ్ కీ గంధం చేరుకుంటుందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు అలాగే ఈ ఉర్సు ఉత్సవాలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నుంచి చాలామంది హాజరవుతారని వారు తెలిపారు చెప్పుకుంటూ పోతే ఈ దర్గాకు చరిత్ర కలదు అంటూ వారు తెలిపారు ప్రతి ఒక్కరు కూడా సయ్యద్ షా మహమ్మద్ దర్వేష్ అలీ షా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవాలని వారు భక్తులను కోరారు

# ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఆగష్టు 08,** ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలంలో పెద్దకృష్ణాపురం గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పెద్ద కృష్ణాపురం గ్రామ ప్రజలు ,వృద్ధులు, మహిళలు
అత్యధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు
వైద్య శిబిరానికి హాజరైన వారిలో విషజ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరణతో పాటు పాటు మందుల పంపిణి కూడచేసారు.
వివిద రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆర్యోగ సమస్యల పారష్కారంతో పాటు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.
ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ మాట్లాడుతూ డెంగీ, మలేరియ, టైఫాయిడ్, చికున్ గున్యా, విరేచనాలు, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలకు ముఖ్య కారణం ఈగలు, ధమలు , కావున ముఖ్యంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, నీటి నిల్వలు లేకుండ చేసుకోవడంతో పాటు దోమలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మన అందరి ఉందని కాచి చల్లార్చిన నీటితో పాటు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి అనిల, కొమర్రాజు జగదీష్ దాసరి మధు హరిప్రసాద్ రాజ్ కుమార్, చిట్టిబాబు, సి హెచ్ ఓ సక్కుబాయి, సూపర్వైజర్స్ ఇస్మాయిల్ విజయ లక్ష్మి , సుమతి,నవ్య, అనిలా, ఏ ఎన్ ఎమ్ కామేశ్వరి,ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయుచున్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారికీ స్వాగతం - సుస్వాగతం.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్,శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య గారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మండల కేంద్రానికి ఉదయం 11 గంటలకు విచ్చేయుచ్చున్నారు

**కార్యక్రమ వివరాలు**

1.నాయిబ్రాహ్మణ( మంగలి)సంఘం భవన భూమి పూజ కార్యక్రమం
2.గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం(ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి సహకారంతో నూతన మెషినరితో వాటర్ ప్లాంట్ ఏర్పాటు).

కావునా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, %చీూఖ×%, యూత్, మహిళ, సీనియర్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సకాలంలో హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని కోరుచున్నాను...

ఇట్లు
సదా మీ సేవలో
మీ జన్నాయికోడె నగేష్
తాజా మాజీ సర్పంచ్ ఆత్మకూర్ (ఎం)

# రీ డిజైన్ పేరుతో బీఆర్ఎస్ పేదోడి సొమ్మును దుర్వినియోగం చేసింది

- ధరణి ని శాశ్వతంగా తుది ముట్టించాలి
- రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీతారామ ప్రాజెక్ట్ రీ డిజైన్ పేరుతో బీఆర్ఎస్ పేదోడి సొమ్మును దుర్వినియోగం చేసింది
- కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లో సముచిత స్థానం కల్పించాలి
- సీతారామ 1 లక్ష 75 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు 93. కోట్లు ఖర్చుపెట్టి 9.6 కిలోమీటర్లు ఏన్కూరు వద్ద లింక్ కెనాల్ ఏర్పాటు చేశాం
- నేల ఆఖరి కల్లా 4.5 ఇల్లు ప్రారంభిస్తాం

**సికె న్యూస్ ప్రతినిధి,సత్తుపల్లి:** ఎన్నికల సమయంలోనే చెప్పాం కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రాష్ట్రంలో ధరణితో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ధరణి శాశ్వతంగా తుది ముట్టించాలని రాష్ట్ర రెవిన్యూ అండ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సీతారామ రీ డిజైన్ పేరుతో బీఆర్ఎస్ పార్టీ గొప్పోలకు పోయి పేదోడి సొమ్మును దుర్వినియోగం చేసిందని. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీలైనంత పొదుపు చేస్తూ సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 550. కోట్లు పాత పేమెంట్లు చేశామని నిద్రపోతున్న కాంట్రాక్టర్లను మేల్కొల్పి సీతారామ 1 లక్ష 75 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు 93 కోట్లు ఖర్చుపెట్టి 9.6 కిలోమీటర్లు ఏన్కూరు వద్ద లింకు కెనాల్ ను ఏర్పాటు చేశామని. ప్రజల సొమ్ము నిరుపయోగంగా గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. కానీ ఇందిరమ్మ రాజ్యం వచ్చాక యుద్ధ ప్రాతిపదికన కెనాల్ పూర్తి చేస్తున్నామని. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పదవి నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రం యొక్క అప్పు 7. లక్షల 19 వేల కోట్లు వుంది. ప్రతి నెల ఈనాటి తెలంగాణ ప్రభుత్వం 6 వేల కోట్లు వడ్డీనే చెల్లిస్తుందని ఆయన తెలిపారు, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బందుల్లేకుండా చిత్తశుద్ధితో 31 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని. నిబద్ధతతో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల నెరవేర్చేందుకు ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ చేస్తుందని గ్రామీణ ప్రాంతాలలో తెల్ల రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు ఇబ్బందులు ఉన్నాయని. రాబోయే కొద్ది రోజుల్లో అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందరమ్మ రాజ్యమన్నారు ఆయన అన్నారు, రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండేందుకు భరోసా కల్పించేందుకు చట్టాన్ని సవరించబోతున్నామని ప్రజల అభిప్రాయాలతో రెవిన్యూ చట్టాన్ని మార్చబోతున్నామని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో ఇళ్ల స్థలాల రెగ్యులరేషన్ చేసేందుకు 25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని రాబోయే మూడు నెలల లోపు నాణ్యమైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అప్రూవల్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని. గడిచిన ప్రభుత్వం యొక్క పాపాలే ఈనాటి రైతు ఆత్మహత్యలకు కారణాలని బీఆర్ఎస్ కాపట ప్రేమ కపట నాటకాలను రైతులు,నిరుద్యోగ యువతులు ప్రజలు గమనిస్తున్నారని చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తే ప్రధాన ప్రతిపక్ష నాయకులు కారు కోతలకు కుస్తున్నారని. మళ్లీ నోరు తెరిస్తే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోతుందని ఈ సందర్భంగా ఆయన



హెచ్చరించారు, మెన్న కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనీసం తెలంగాణ రాష్ట్ర పేరు ఉచ్చరించకపోవడం బడ్జెట్ కేటాయించకపోవడం దారుణమని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించి రాష్ట్రానికి రావలసిన నిధులు సముచిత స్థానం కల్పించాలి ఆయన కోరారు, రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతగా 4.5 లక్షల ఇల్లు ఈ నెల ఆఖరి కల్లా ప్రారంభించబోతున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పంటల భీమా కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని రైతును రాజకీయాలనేదే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్, సీతారామ ప్రాజెక్టు అధికారులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు,.....

# గ్రామసభలో మాట్లాడుతున్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.




**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 08,** ఎటపాక మండలం గుండాల సచివాలయంలో స్థానిక సర్పంచ్ మరియు, పురుషోత్తపట్నం సర్పంచ్ ఆధ్వర్యంలో ముందస్తు ఫ్లడ్ మీటింగ్ మరియు పారిశుద్ధ్యం అనే అంశాల మీద స్థానిక ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా, వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, అలుగులు, బాగా పొంగిపొర్లుతున్నాయి కావున ప్రజల అటువైపునకు వెళ్లకూడదని మరియు గోదావరి కూడా మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయి కావున వరద ముంపునకు గురయ్యేటువంటి కుటుంబాలు ఏవైతే ఉన్నాయో వారందరూ కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా వర్షాకాలంలో ఇంట్లో మన పరిసరాల లో వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని, ఒకవేళ ఉన్నట్లయితే, ఆ నిల్వ ఉన్న నీటిలో చిన్న పురుగులుగా తయారై, తద్వారా దోమలుగా తయారయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. అంతేకాకుండా వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మరియు ఇళ్లలో దోమల బారి నుండి కాపాడుకొనుటకు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. మరియు సచివాలయ అధికారులకు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసుకుంటూ బ్లీచింగ్ చల్లాలని మరియు మెడికల్ సిబ్బంది ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపులు కండక్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి గుండాల సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధా ఆదినారాయణ, వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దత్తాయి పల్లి గ్రామంలో ఇంటింటి జ్వరం సర్వే

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**సి కే న్యూస్ :షాద్ నగర్ ఆగస్టు 8 :** కేశంపేట్ మండలం లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్త ఉండాలని కోరారు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్. స్వచ్ఛత – స్వచ్ఛతనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని దత్తాయ పల్లి గ్రామంలో ఫివర్ సర్వే నిర్వహించారు.ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు,ఆశ వర్కర్ స్వప్న,జ్యోతి,రవి,కిష్టయ్య ,కుమార్, లచ్చయ్య పాల్గొన్నారు.

# ప్రెగళ్లపాడు నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కనకయ్య

- తెలంగాణ లో ప్రజాపాలన నడుస్తుంది
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఆగష్టు 08,** టేకులపల్లి మండలం ప్రెగళ్లపాడు లో నూతన గ్రామ పంచాయతీ భవనంనాన్ని గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా లో ప్రజపాలనా నడుస్తుంది, ఎన్నికల్లో ఇచ్చినా ప్రతి హామీ ని సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుందన్నారు త్వరలో నే అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామ్మన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్ పి డి ఓ రవీందర్ రావు, పంచాయతీ ప్రత్యేక అధికారి తార, సొసైటీ డైరెక్టర్ లక్కినేని శ్యామ్ బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి శ్రీ నరసింహస్వామి వారికి మకర తోరణం బహుకరణ



**యాదాద్రి యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 8 :** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మెహిదీపట్నంకు చెందిన మీనీష్. అపర్ల దంపతులు సుమాలరు 3 లక్షల విలువ గోల్డ్ కోటిగ్ మకర తోరణం ను ఆలయ ఈవో భాస్కరరావుకు గురువారం అందజేశారు. ముందుగా వారు స్వామివారిని దర్శించుకుని. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వేద ఆశీర్వచనం.తోర్థప్ర సాదాలు అందజేశారు.

## మొదటి శ్రావణ శుక్రవారం ... ఇలా పూజ చేయండి...

శ్రావణమాసం మొదలైంది. మొదటి శుక్రవారం ఆగస్టు9న . శ్రావణమాసం వరలక్ష్మివ్రతం చేసుకోవడం ఎంత విశిష్టత కలిగి ఉంటుంది. ప్రతి శ్రావణ శుక్రవారం కూడా అంతే ప్రాధాన్యత కలిగిఉంటుంది. శ్రావణమాసం మొదటి శుక్రవారం పూజ ఎలా చేయాలి? ఏ నైవేద్యం పెట్టాలి. అమ్మవారిని ఎలా అలంకరించుకోవాలో తెలుసుకుందాం. . శ్రావణ శుక్రవారం నాడు మహాలక్ష్మిని పూజించడం ద్వారా దీర్ఘసుమంగళీ ప్రాప్తం చేకూరుతుంది. శ్రావణ మాసం ప్రతి శుక్రవారం నాడు మహిళలు నిష్ఠతో మహాలక్ష్మిని పూజిస్తే సిరిసంపదలు వెల్లివిరుస్తాయని విశ్వాసం. మనకు ఉన్న ఆర్థిక సమస్యలు తొలగిపోవాలంటే శ్రీమహాలక్ష్మిని పూజించాలని పండితులు చెబుతున్నారు. అందుకే శ్రావణమాసంలో ఎన్ని శుక్రవారాలు వస్తున్నాయో అన్ని శుక్రవారాలు అమ్మవార్లను పూజించండి.. మొదటి శ్రావణ శుక్రవారం ఆగస్టు 9 వ తేదీన వస్తుంది. ఉదయాన్నే లేచి తలస్నానం చేసి ముగ్గులు వేసి అలంకరించుకోవాలి.లక్ష్మి అనగానే ప్రతి ఒక్కరూ కేవలం ధనం మాత్రమే అనుకుంటారు. అయితే లక్ష్మి అంటే ధైర్యం, విద్య, ధాన్యం, విజయం, పరపతి, గుణం, సంతానం వంటి కోరికలన్నీ నెరవేరుస్తుంది. అందుకే ఆ మాతను ఎక్కువగా ఆరాధిస్తారు. అమ్మవారి ఫోటోను ప్రతిష్ఠించుకోవడానికి పీఠం వేసి అలంకరించుకోవాలి. అమ్మవారిని, విగ్రహాన్ని మీ శక్తికొలది పూలు, నగలు వేసి అలంకరించుకోవాలి. పూజచేసే ఆడవారు కూడా అమ్మవారిలాగా బొట్టు, గాజులు, పసుపు పెట్టుకుని ఉండాలి. ఎప్పుడూ వేసుకునే బట్టలు కాకుండా కాస్త ప్రత్యేకంగా అలంకరించుకోండి. కొత్త బట్టలైతే మరీ మంచిది. కొత్తవి కుదరని పక్షంలో పీరియడ్స్? సమయంలో వాడని దుస్తులు వేసుకోండి.

శ్రావణ మాసం మొదటి శుక్రవారం అమ్మవారి దగ్గర నిండుగా పసుపు, కుంకుమ గిన్నెలు అమ్మవారి దగ్గర పెట్టండి. తర్వాత అమ్మవారి విగ్రహం ఏదైనా ఉంటే పూజలో పెట్టండి. కొత్తవస్తువులు ఏవి తీసుకున్న పూజలో పెట్టండి. గజరాజులు ఉంటే అమ్మవారి వద్ద పెట్టండి. అమ్మవారు పాలసముద్రం నుంచి బయటకు రాగానే ఈ గజరాజులు అమ్మవారికి అభిషేకం చేస్తాయి. అందుకే లక్ష్మీదేవి పూజలో వీటిని కూడా అలంకరించుకోవాలి. ధనలక్ష్మి కుంచం ఉంటే ఏర్పాటు చేసుకోండి. మొదటిరోజు అమ్మవారి విగ్రహానికి లేదా ఫోటోకు యాలకుల మాల వేస్తే అప్పులబాధలు తీరతాయి. ఇవి 9,11,21 మాలగా కుచ్చి వేయాలి. కాసులమాల ఏదైన ఉంటే వేసుకుని అలంకరించుకోండి.అమ్మవారి కామాక్షీదీపం ఉంటే పెట్టండి. ఈ దీపాన్ని కూడా ప్లేటులో బియ్యం, తమలపాకుపై పెట్టి అలంకరించుకోండి. అంతేకాదు ఈరోజు ఐశ్వర్యదీపం అంటే ఉప్పుదీపం కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఇది మన ఆర్థిక సమస్యలను తొలగిస్తుంది. శుక్రవారం ఉదయం లేదా సాయంత్రం వేళలో ఉప్పుదీపం పెట్టుకోండి. ఒక ప్రమిదలో నెయ్యివేసి ఏర్పాటు చేసుకోండి. అమ్మవారి పీఠం ముందు పాదాలు ముగ్గు వేసుకోండి. అమ్మవారికి ఎంతో ఇష్టమైన జవ్వాదిపొడిని పూజలో చల్లుకోండి. ఇప్పుడు పూజను దీపారాధాన ఏకహారతితో మొదలు పెట్టండి.

ఏ పూజ చేసిన ముందుగా వినాయకుడికి పూజించడం సాంప్రదాయంగా కృతయుగం నుంచి వస్తున్న ఆచారం. అందుచే మొదట విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని పూజించి.... ఆ తర్వాత లక్ష్మీదేవి పూజను మొదలు పెట్టాలి. అమ్మవారి దీపం వద్ద పసుపు, కుంకుమ, అక్షితలు, పూలు వేసి నమస్కారం చేసుకోవాలి. అమ్మవారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేస్తే చాలా మంచిది. శుద్ధజలంతో అభిషేకం వేసి ధూపం వేయాలి. ఈ పంచామృతాలు ప్రసాదంగా తీసుకోవచ్చు. ఆ తర్వాత అమ్మవారిని అందంగా అలంకరించుకోవాలి. విగ్రహం లేనినారు కాయిన్స్ కు కూడా పూజచేయవచ్చు.ఇప్పుడు అమ్మవారి పాదాలవద్ద అక్షితలు, పూలు, కుంకుమ వేస్తూ సహస్రనామాలు, స్వామివారి నామాలను జపించుకోవాలి. ఈ పూజను ఉదయం లేదా సాయంత్రం సమయంలో చేయాలి. మీరు ఈ పూజను ఉపవాసం ఉండి కూడా చేసుకోవచ్చు.. ఆరోజు మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ నాన్ వెజ్ తినకుండా బ్రహ్మచార్యం పాటించండి. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మివ్రతం చేసుకుంటాం.

ప్రతీవారం కలశం పెట్టుకుంటే మరుసటిరోజు కదిలించండి. అమ్మవారివద్ద మీరు సంపాదించిన డబ్బులు మీ శక్తి కొలది పెట్టండి. ఆ తర్వాత 9 యాలకులు కూడా అందులో వేయండి. కొద్దిగా పచ్చకర్పూరం కూడా ఆ డబ్బులో వేయండి. అధికఖర్చులు తగ్గుతాయి. అమ్మవారికి జాకెట్ ముక్కతో సహా తాంబూలం ఇవ్వండి. ప్రతీవారం శనగలు పెట్టాలి. దీంతోపాటు పాలు, వీటితో చేసిన నైవేద్యంగా పెట్టాలి. కొబ్బరికాయను నివేదన చేయాలి. అమ్మవారికి మీ కష్టలను అమ్మవారికి చెప్పి ప్రదక్షిణలు చేయాలి. అక్షితలు, పూలు చల్లండి. ఇక పూజలో పెట్టిన డబ్బులు, యాలకులు మరుసటిరోజు బీరువాలో దాచుకోండి. యాలకులను పర్సు, హ్యాండ్ బ్యాగులో కూడా పెట్టుకోవచ్చు. అమ్మవారి పీఠాన్ని పెట్టుకుంటే శనివారం కదిలించండి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!



వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొక్కోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.

# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# పిక్ టాక్ : అందాల శ్రద్ధ విందుతో దాస్

సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. అందం విషయంలో చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఈమె ముందు దిగదుడుపే అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు మరెవ్వరు నిలువరు. అయినా కూడా కాలం కలిసి రాలేదు. ఎంతటి అందాల ఆరబోత చేసినా, ఎంతగా కష్టపడ్డా కూడా సినిమాల్లో ఈ అమ్మడికి దక్కుతున్న ఆఫర్లు అరాకొర మాత్రమే. లక్కీగా తన అందం తో, అందాల ఆరబోత ఫోటోలతో ఏకంగా 15 ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగుతూనే వస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు అలరించే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయ్యింది.

%ూశ్రీంశీ =ఝుం% - యానిమల్ చూశాక.. రానా నాయుడుపై రానా వ్యూ ఇదీ!



తాజా ఫోటో షూట్ లో అందాల ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ ఆకట్టుకుంది. క్లోజప్ లో క్లీవేజ్ షో చేస్తూ వావ్ అనిపించింది. కవ్వించే చూపులతో అదరగొడుతుంది. అందాలను శ్రద్ధగా ఫోటో షూట్ ద్వారా నెటిజన్స్ కు అందించడం ఈ అమ్మడికే సాధ్యం అంటూ మరోసారి ఈ ఫోటోలు నిరూపించాయి అంటూ నెటిజన్స్ మరియు ఈ అమ్మడి అభిమానులు మాట్లాడుకుంటున్నారు. నెట్టింట తెగ సందడి చేస్తున్న ఈ ఫోటోలు చూసి చాలా మంది ఇంతటి అందగత్తెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట ప్రస్తుతం సందడి చేస్తున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి.

ఇప్పటికి కూడా ఐటం సాంగ్స్ తో పాటు సినిమాలో కీలక పాత్రలకు మరియు వెబ్ సిరీస్ లకు ఈ అమ్మడిని సంప్రదిస్తున్న వారు చాలా మంది ఉన్నారు.

## అద్భుత మైన లుక్స్



## అందాల' రాశి' సౌందర్య లహరి



## 1600 కోట్ల ఖరీదైన భవంతిని కొన్న స్టార్ కపుల్



స్టార్ కపుల్ డ్రీమ్ హౌస్ డీల్ ఇప్పుడు ఇంటా బయటా సంచలనంగా మారింది. ఈ విలాసాల ఇంటి ఖరీదు రూ.1600 కోట్లు పైమాటే. ఇంత ఖరీదైన ఇల్లు ఇంతకీ ఏ దేశంలో ఉంది? అంటే.. అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో. ఇంతకీ ప్రాపర్టీని కొనుగోలు చేసిన స్టార్ కపుల్ ఎవరు? అని అడిగేస్తే.. పాపులర్ హాలీవుడ్ స్టార్లు బియాన్స్ - జే-జెడ్ గురించే ఇదంతా. ఇటీవలే సదరు %ూా%-లిస్టర్ జంట 40000 చదరపు అడుగుల భవనం కొనుగోలు కోసం 200 మిలియన్ డాలర్లు వెచ్చించిందని అమెరికన్ మీడియాలో కథనాలొస్తున్నాయి. ప్రిట్జ్ కెర్ ప్రైజ్-విన్నింగ్ ఆర్కిటెక్ట్ టాడావో రూపొందించిన సమకాలీన కాంక్రీట్ భవనం పసిఫిక్ మహాసముద్రం ఎదురుగా ఉంది. అలాగే అమ్మకందారులైన ఆర్ట్ కలెక్టర్ బిల్ మరియా బెల్ లకు అనువైన భారీ స్థలాలు ఉన్నచోట ఈ ఇల్లు ఉందని హాలీవుడ్ మీడియా %ఙ్గీ% తెలిపింది.

40 వేల చదరపు అడుగుల నివాసాన్ని లాస్ ఏంజిల్స్ కు చెందిన డిజైన్ సంస్థ %ఔన్%తో టాడావో ఆండో రూపొందించారు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ ఇంటిని నిశ్శబ్దంగా 295 మిలియన్ల డాలర్లకు అమ్మాలని యజమానులు భావించినట్టు తెలిసింది. అయితే ఈ డీల్ 2000 మిలియన్ డాలర్లు (1641 కోట్లు)కు పూర్తయింది. ఈ డీల్ కాలిఫోర్నియాలో ఇప్పటివరకు విక్రయించబడిన అత్యంత ఖరీదైన డీల్ అని తెలుస్తోంది. ఆస్తి రికార్డుల ప్రకారం %ఖ.ా%.లో విక్రయించబడిన రెండవ అత్యంత ఖరీదైన నివాస ఆస్తి. మరొక మాలిబు ఎస్టేట్ గోల్డెన్ స్టేట్ అత్యంత ఖరీదైన గృహంగా 177 మిలియన్ డాలర్ల రికార్డును కలిగి ఉంది. ఇతర రికార్డుల ప్రకారం బిలియనీర్ కెన్ గ్రిఫిన్ కు 2019లో న్యూయార్క్ పెంట్ హౌస్ ను 238 మిలియన్ డాలర్లకు విక్రయించడం అత్యంత ఖరీదైన డీల్. %ఖ.ా%. వెస్ట్ సైడ్ ఎస్టేట్ ఏజెన్సీకి చెందిన కర్ట్ రాప్పపోర్ట్ ఈ జాబితాలో ఉన్నారు. అలాగే కాలిఫోర్నియా రాష్ట్రంలోని అత్యంత ఖరీదైన ఇల్లుగా రికార్డుల్లో ఉన్న అనేక ఆస్తులు పోటీ పడ్డాయి. కానీ వేలంలో 200 మిలియన్ డాలర్ల మార్కుకు తగ్గాయి. ఉదాహరణకు ది వన్ అపారమైన బెల్ ఎయిర్ ఎస్టేట్ దాదాపు 300 మిలియన్ డాలర్లతో డీల్ ప్రారంభమైంది. నిర్మాణ సమయంలో ఇంకా ఎక్కువ ఖర్చు చేసారు. అయితే ప్రాజెక్ట్ బస్ట్ అయిన తర్వాత వేలంలో సగం కంటే తక్కువకు విక్రయించారని హాలీవుడ్ మీడియా పేర్కొంది.